జనజీవనం అస్తవ్యస్తం

జనగామ: హైదరాబాద్ రోడ్డులో వరద ప్రవాహం



తరిగొప్పుల: పంట పొలాల్లోకి ప్రవహిస్తున్న పెద్ద మత్తడి వరద నీరు



జనగామ: డ్రెయినేజీలో సిల్ట్‌ను తొలగిస్తూ వరద నీటిని మళ్లించే ప్రయత్నం



జనగామ: హనుమకొండ రోడ్డులోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో వరద ఉధృతి



జనగామ రూరల్: బురదమయంగా ఉన్న రోడ్డు



అల్పపీడనం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. జోరుగా కురుస్తున్న వానలకు చెరువులు, కుంటలు, వాగులు నిండి జలకళను సంతరించుకున్నాయి. పలుచోట్ల చెరువులు, కుంటలకు మత్తళ్లు పడి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షపునీటితో పంటపొలాలు నీటమునిగాయి. ఎడతెరిపి లేని వర్షాలతో రోడ్లన్నీ జలమయం కావడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలు ఇల్లు నేలమట్టమయ్యాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగి కరెంట్‌కు అంతరాయం ఏర్పడింది. ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను చెరువులు, కుంటల వద్దకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. జనగామ పట్టణంలో జోరు వర్షాలకు కాలనీలు, రోడ్లు జలమయమయ్యాయి. నాలాలు, డ్రెయినేజీలు నిండిపోయి మురికి నీరు పైకి వస్తుంది. దీంతో మున్సిపల్ అధికారులు స్పందించి, డ్రెయినేజీల్లో వరద నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు.

- సాక్షి నెట్‌వర్క్



జనగామ: ఆర్టీసీ చౌరస్తాలో వర్షం కారణంగా నిలిచిన ట్రాఫిక్



జనగామ: కుర్మవాడలో కొట్టుకు వచ్చిన చెత్త



స్టేషన్‌ఘన్‌పూర్: నీటమునిగిన పొలాలను చూపిస్తున్న రైతు ప్రణయ్‌భాస్కర్



కొడకండ్ల: జలమయమైన పాఠశాల ప్రాంగణం



చిల్పూరు: మల్లన్నగండి వద్ద ఎస్సై వినయ్‌కుమార్



జనగామ: ఆర్టీసీ చౌరస్తాలో కురుస్తున్న వర్షం



జనగామ: శ్రీనగర్ కాలనీలో ఇళ్ల ముందు వరద ఉధృతి



బచ్చన్నపేట: మత్తడి పోస్తున్న గుడి చెరువు



రఘునాథపల్లి: కోడూరులో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు వద్ద సూచనలు ఇస్తున్న ఆర్డీఓ మురళీకృష్ణ



స్టేషన్‌ఘన్‌పూర్: మత్తడి పోస్తున్న సమిరిగొండ చెరువు



జనగామ: జోరు వర్షంలోనూ సైతం రాకపోకలు



స్టేషన్‌ఘన్‌పూర్: ఇళ్లలోకి చేరిన నీరు



పాలకుర్తి: వరద నీటిలో రోడ్డు దాటుతున్న ప్రజలు



చిల్పూరు: తెగిన మట్టి రోడ్డు



తరిగొప్పుల: వరద ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్, సీఐ



తాటికొండలో వల్లభరాయిని చెరువు మత్తడి వద్ద వరదనీరు దాటుతున్న కూలీలు



స్టేషన్‌ఘన్‌పూర్: మత్తడి పోస్తున్న తాటికొండ వల్లభరాయుని చెరువు



స్టేషన్‌ఘన్‌పూర్: నీట మునిగిన పొలాలు

క్లుప్తంగా

కేంద్ర మంత్రిని కలిసిన ‘బీరప్ప’



జనగామ: కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగపురం కిషన్‌రెడ్డిని జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప మంగళవారం హైదరాబాద్‌లో కలిసి సత్కరించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లుతో కలిసిన ఆయన కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

నివాళి



జనగామ రూరల్: మండలంలోని గోపిరాజుపల్లికి చెందిన లింగాల యాకూబ్‌రెడ్డి సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కాగా, మంగళవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబీకులను పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

హరీశ్‌రావు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

జనగామ రూరల్: మంత్రి హరీశ్‌రావు కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడ నరేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పోత్కనూరి ఉపేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల అండతోనే మునుగోడులో పార్టీ తన ప్రతిష్టను నిలుపుకుందని గుర్తు చేశారు. సిద్దిపేటలో అంగన్‌వాడీ సమావేశంలో కమ్యూనిస్టులకు కార్యకర్తలే లేరని హరీశ్‌రావు అనడం సరికాదన్నారు. మల్లేషం, ఆనందం, బాబు, చారి పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వివాహిత మృతి



కవిత (ఫైల్)

నర్మెట : పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఓ వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని వెల్దండలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లికి చెందిన దొడ్ల వెంకటమ్మ, సిద్దయ్య దంపతుల కూతురు కవిత(28)కు మండలంలోని వెల్దండకు చెందిన బైరగోని కౌసల్య, ఎల్లయ్య దంపతుల కుమారుడు సాంబయ్యతో 2014లో వివాహం జరిగింది. ఈక్రమంలో దంపతుల మధ్య తరచూ గొడవలు చోటు చేసుకోవడంతో పెద్దమనుషులు పలుమార్లు సర్దిచెప్పారు. కాగా, ఆదివారం రాత్రి సాంబయ్య చేయి చేసుకోవడంతో మనస్తాపం చెందిన కవిత పురుగుల మందుతాగి అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆస్పత్రికి.. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా మంగళవారం మృతి చెందింది. ఈ ఘటనపై భర్త,అత్త మామల వేధింపులే కారణమంటూ మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

గుర్తు తెలియని వ్యక్తి..



లింగాలఘణపురం: మండలంలోని జనగామ–సూర్యాపేట రోడ్డులో రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి జనగామ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. ఎస్సై ప్రవీణ్ కథనం ప్రకారం.. వడిచర్లకు చెందిన గండి సురేశ్ పటేల్‌గూడెం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని బైక్‌తో ఢీకొట్టాడు. దీంతో అతని కాళ్లు, చేయి విరిగి తలకు బలమైన గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. మృతదేహం జనగామ ఏరియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచామని ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఇంటి నిర్మాణానికి దాతల చేయూత



గుడిసె వద్ద సోమక్క

పాలకుర్తి: మండలంలోని వావిలాలలో కనీస సౌకర్యం లేక గుడిసెలో ఉంటున్న నిరుపేద మహిళ చిప్పల సోమక్క జీవనం కొనసాగిస్తూ తీవ్ర ఇబ్బంది పడుతోంది. ఇద్దరు కుమారులు హైదరాబాద్‌కు వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నా రు. ప్రభుత్వ పింఛన్‌పై జీవిస్తున్న ఆమె కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. ఈమెతో పాటు 4వ తరగతి చదివే మనవడు ఉన్నాడు. దళిత నిరుపేద మహిళ ఇబ్బందిని తెలుసుకున్న దాతలు ఎంపీఐ గంట రవీందర్ రూ.10 వేలు, తదితరులు ఇంటి నిర్మాణం కోసం సాయం అందజేశారు. ఇప్పటి వరకు రూ. 72, 500 జమ అయ్యాయి. గూడు లేని తనకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, తన దీన స్థితిని చూసి నివాసం ఏర్పాటు చేయిస్తున్న రవీందర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపింది.

మణిపూర్ ఘటనకు మోదీ బాధ్యత వహించాలి



నర్మెట: నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

జనగామ రూరల్: మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యత వహించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తా, వద్ద మణిపూర్ సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అరుణ, జనార్దన్, సోమయ్య, శ్రీశైలం, మల్లేశం, వెంకట్రాది, ఎల్లయ్య పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

మణిపూర్ హింసాకాండకు వ్యతిరేకంగా క్రిష్టియన్, మైనార్టీ జేఏసీ చేపట్టిన ర్యాలీకి బీఎస్పీ మద్దతు తెలిపింది. బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నీర్మాల రత్నం మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలని అన్నారు. కుమార్, చంద్రశేఖర్ , మహేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

నర్మెట: మణిపూర్‌లో జరిగిన అకృత్యాలకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, మండల కార్యదర్శి పాతూరి ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మణిపూర్ ఘటనపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపిన వారు మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు దేవరకొండ పద్మ, నాయకులు మాలోత్ సీతారాం, రాయారపు ఎల్లయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

బచ్చన్నపేట: మణిపూర్ ఘటనపై మోదీ స్పందించక పోవడంతో సీపీఐ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి దిష్టిబొమ్మను మండల కేంద్రంలో దహనం చేశారు. మండల కార్యదర్శి బంటు పాండు, సత్తయ్య. వెంకట్‌రెడ్డి, మనోహర్ , శాంతయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న రవి తదితరులు

దేవరుప్పుల: ఇటీవల మృతి చెందిన బండకొత్తలపల్లి వాస్తవ్యుడు, బాల్యమిత్రుడు కన్న ఉపేందర్ కుటుంబానికి కామారెడ్డిగూడెం హైస్కూల్ 2005 బ్యాచ్ సహచరులు రూ. 51 వేల డిపాజిట్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింత రవి మాట్లాడుతూ మిత్రుడి పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, అజయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు..

మండలంలోని మున్‌పహాడ్‌కు చెందిన దొంతోజు యాదిగిరి మృతి చెందగా అంత్యక్రియల ఖర్చుకు దేవరుప్పుల హైస్కూల్ 1993 బ్యాచ్ విద్యార్థులు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సర్పంచ్ వర్రె మధు, మిత్రులు తోటకూరి కిష్టయ్య, కారుపోతుల వెంకన్న, ధావుల సాంబయ్య, దూడిమెట్ల సోమనర్సయ్య, జోగు యాదగిరి, వీరమళ్ళ రమేష్, నీలా సోమన్న ఉన్నారు.

బాధిత కుటుంబానికి..

మండల కేంద్రంలోని కొత్తకాలనీలో ఇటీవల తేలుకాటుతో మృతిచెందిన లొడంగి ఆంజనేయులు కుటుంబానికి స్థానిక శ్రీ కృష్ణ యాదవ యూత్ సంఘం ఆధ్వర్యంలో రూ.32,500 ఆర్థికసాయం అందించారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



కొడకండ్ల: సీఎం, మంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

కొడకండ్ల: వీఆర్‌ఏలను రెగ్యులరైజేషన్ చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల వీఆర్‌ఏలు సంబురాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు ఫ్లెక్సీకి వీఆర్‌ఏలు క్షీరాభిషేకం నిర్వహించారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చిన ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నాయకులు వెంకటయ్య, శ్రీశైలం, వెంకటేష్, రాజు, మంజుల, యాకేష్, శ్రీకాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ పేస్కేల్ అమలు చేయడంపై వీఆర్‌ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గొడిశాల అనూష హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. వీఆర్‌ఎల మండల అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, ఉపాధ్యక్షురాలు ఉమామహేశ్వరీ, బింగి భాస్కర్, మహమ్మద్ జబ్బార్, మొలుగూరి శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

‘ఎస్సీలకే వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి’

బచ్చన్నపేట: మండలంలోని పీఏసీఎస్ వైస్ చైర్మన్ పదవిని ఎస్సీలకే ఇవ్వాలని పలు డైరెక్టర్లు కోరుతున్నారు. ఇప్పటి వరకు కొనసాగుతున్న వైస్ చైర్మన్ బేజాడి సిద్దులుపై చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్‌తో పాటు పలువురు డైరెక్టర్లు అవిశ్వాన్ని ప్రకటిస్తూ తీర్మానం చేసి జిల్లా సహకార అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శంకర్‌కు తీర్మాన పత్రాన్ని అందజేశారు. సొసైటీలో 13 మంది సభ్యులు ఉండగా 10 మంది తీర్మానంపై సంతాకాలను చేశారు. దీంతో అవిశ్వాసం వీగడం ఖాయం కావడంతో నూతన వైస్ చైర్మన్ ఎవరనేది తేలడం లేదు. చైర్మన్ పదవీ జనరల్ కేటగిరీ కావడంతో ఇప్పటి వరకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి సిద్దులు వైస్ చైర్మన్‌గా కొనసాగాడు. ఇప్పుడు కూడా ఆ పదవిని బీసీ వర్గానికే ఇవ్వకుండా ఎస్సీలకు ఇచ్చి సమ న్యాయం చేయాలని డైరెక్టర్లు తాడిచెట్టు యాదమ్మ, గడిపె ప్రభాకర్‌లు పోటీ పడుతున్నారు. ఈ పదవికి పలువురు జనరల్, బీసీ డైరెక్టర్లు కూడా పోటీపడుతున్నారని పలువురు డైరెక్టర్లను బుజ్జగిస్తున్నట్లు సమాచారం. కానీ ఎస్సీలకు ఇచ్చి వారిని గుర్తించాలని అధికార పార్టీ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

సంక్షిప్త సమాచారం

చర్య తీసుకోవాలి

తరిగొప్పుల: డబుల్ బెడ్రూం ఇళ్ల దరఖాస్తు దారుల నుంచి డబ్బులు వసూలు చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. సాక్షి దిన పత్రికలో ప్రచురితమైన డబుల్ పంపిణీలో అక్రమాలు అనే కథనంతో టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు వారు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రమేష్, శ్రావణ్‌రెడ్డి, కుమార్, థామస్, చేర్యాల మండల మాజీ అధ్యక్షుడు రవి, రాజు, వీరన్న, మల్లయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

ఎన్నిక

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టలో మంగళవారం స్వయంకృషి ఆటోయూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షుడు జీడి రమేష్, ఉపాధ్యక్షుడు గద్దం సాయి, ప్రధాన కార్యదర్శి దార సంజీవ, కోశాధికారి పెండ్యాల రవి ఎన్నికయ్యారు.

వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్ష పదవి నుంచి నరేష్ తొలగింపు

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలం వైఎస్సార్‌టీపీ అధ్యక్ష పదవి నుంచి ముసిపట్ల నరేష్‌ను తొలగించినట్లు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేట్ ఇన్‌చార్జ్ సంగాల ఈర్మి యా మంగళవారం ప్రకటనలో తెలిపారు. నరేష్ వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ కార్యక్రమాలకు వ్య తిరేకంగా వ్యవహరిస్తున్నాడని తెలి పారు. నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా తాను చెప్పినా వినకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఈ విషయమై ఇప్పటికే పార్టీ జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అయినప్పటికీ వైఖరి మారకపోవడంతో పదవినుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు.

జీపీ రికార్డుల తనిఖీ

బచ్చన్నపేట: గ్రామాల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో ఆయిల్ బాల్స్‌ను వేయాలని ఎంపీడీఓ రఘురామ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని బసిరెడ్డిపల్లిలో జీపీ రికార్డులను తనిఖీ చేసి యాప్‌లోకి అప్‌లోడ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ సర్పంచ్‌లు డబ్బులు చెల్లించి కూలీలతో పారిశుద్ధ్య పనులు చేయించాలని అన్నారు.

అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలి

పాలకుర్తి టౌన్: ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాల్సిన ఎంఈఓ భగవాన్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు డి. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల ఏర్పాటు చేయకుండా ఎంఈఓ తన ఇష్టానుసారంగా చేస్తున్నాడని అన్నారు. ఎంఈఓ భగవాన్ చేస్తున్న అక్రమ డిప్యుటేషన్ పరిశీలించి వాటిని రద్దు చేయాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు అన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



20 ఆకారంలో కూర్చొని నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు

సాక్షి నెట్‌వర్క్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా మంగళవారం మోకాళ్లపై నిల్చొని, తలకిందులుగా, చెవిలోపువ్వులు, 20వ రోజు సమ్మె కావడంతో 20 ఆకారంలో కూర్చొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ దీక్ష చేపట్టిన కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు.